గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 16-10-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-10-16 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-10-17 | 2020-10-18 | 2020-10-19 | 2020-10-20 | 2020-10-21 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 6.0 | 7.0 | 7.0 | 10.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 32.0 | 32.0 | 30.0 | 32.0 | 32.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 23.0 | 24.0 | 23.0 | 23.0 | 23.0 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 88 | 89 | 87 | 85 | 81 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 58 | 56 | 70 | 60 | 56 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 8.4 | 7.6 | 7.9 | 8.7 | 11.6 |
| గాలి దిశ (డిగ్రీ) | 236 | 225 | 285 | 287 | 288 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 8 | 7 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి అక్కడకాడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 30-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23-24 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

తేలికపాటి వర్ష సూచన ఉన్నది. వరిలో ఆకుముడుత ఆశించకుండా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

కంది పంట విత్తి ఎక్కడైన మొగ్గ మొదలయ్యే దశలో ఉన్నట్లయితే వేప నూనె 5 మి.లీ. + 1 గ్రా. సబ్బు పొడి/లీ. నీలికి చో.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం వరి నారు పోసుకునే రైతులు చలి ఎక్కువగా వున్న ప్రదేశాలలో అగ్గి తెగులును తట్టుకొనే NLR-34449, NLR-33541 వంటి రకాలను ఎన్నుకొని తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • ప్రస్తుత వాతావరణంలో నారు మడిలో కాండం తొలుచు పురుగు కూడా ఆశించి నష్టపరిచెందుకు అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా వుండి కార్బోఫ్యురాన్ 3జి గుళికలు సెంటు నారు మడికి 160 గ్రా. చొ.న వెదజల్లుకోవాలి. • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరి పంటలో ఆకులు ఎండినట్లుగా కనబడి మొదలు నల్లగా మారి కాండం కుళ్ళి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా పొలంలో నీళ్ళు తీసివేసి ఆరబెట్టిన తరువాత హెక్సాకొనాజోల్ @2 మి.లీ లేదా ప్రోపికొనజోల్ @ 1 మి.లీ/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ కోతలు చేపట్టే రైతులు విత్తనం కొరకు వాడు కాయలను బాగా ఆరబెట్టి కాయలో తేమ శాతం 9% వరకు ఉండేలా చూడాలి. కాయలను నిల్వ చేసేందుకు గాను మలాథయాన్ 5-10 మి.లీ./లీ. నీటికి చొ.న. కలిపిన ద్రావణంలో గొనె సంచులను అరగంట ముంచి భాగుగా ఎండబెట్టి ఆ తరువాత ఈ గోనె సంచులలో నిల్వ చేసుకోవలెను. • ప్రస్తుతం 70-80 రోజుల వేరుశనగ పంటలో ఆకు మచ్చ తెగులు అధికమయ్యే అవకాశం ఉంది. నివారణగా హెక్సాకొనజోల్ 2 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| కంది | • ప్రస్తుతం మబ్బులతో కూడిన వాతావరణం ఉన్నందున ముందుగా వేసిన స్వల్పకాలిక మరియు స్థానిక కంది రకాలలో పంట మొగ్గ దశ చేరే అవకాశం వుంది. ఈ పరిస్థితులలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉన్నందున నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. + డి.డి.వి.పి. 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |
| ఫింగర్ మిల్లెట్ | • ప్రస్తుత వాతావరణం రాగిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లోజోల్ 0.5 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణం మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మ్యాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| టమోటా | ప్రస్తుతం టమోటా పంటలో ఆకు మాడు తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) మాంకోజెబ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| టమోటా | టమోట పంటలో అక్కడక్కడా సూది పురుగు ఆశించి ఉన్నందున ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటె కోరాజెన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | ప్రస్తుతం కూరగాయ పంటలలో ఆకు తినే పురుగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్వినాల్ఫాస్ 2 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| మిరప | ప్రస్తుత వాతావరణం మిరపలో నారు కుళ్ళు ఆశించడానికి అనుకూలం. నారుకుళ్ళు నివారణగా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. / లీ. నీటికి (లేక) బోర్డాక్స్ మిశ్రమం 1 శాతం పిచికారి చెయ్యాలి. |